


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 74 | 28-05-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00





# పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

## అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న రేవంత్

వివరాలు 2లో..





వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు.

## త్వరలో ఇందిరమ్మ ఇళ్ల

# పంపిణీ కార్యక్రమం

2

- ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి
- జీహెచ్‌ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు
- కెటిఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు
- మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్‌ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం.



# మాజీ సిం విజయన్ ఇంటి వద్ద ఉద్రిక్తత

## ఇడి అధికారుల కారుపై రాళ్లదాడి

## దాడిలో ధ్వంసం అయిన కారు అద్దాలు

## అధికారులకు తృటిలో తప్పిన ప్రమాదం

పేజీ 2

కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా ఆయన నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. వీటిని తీవ్రంగా వ్యతిరేకించిన పినరయి మద్దతుదారులు.. ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో ఈడీ అధికారులపై దాడికి పాల్పడ్డారు. వారి కారు అద్దాలు ధ్వంసం చేశారు. పోలీసులు, కేంద్ర బలగాలు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ వారు వెనక్కి తగ్గకపోవడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## కల్లాల వద్ద

# దైన్యంగా రైతులు

- పంటల కొనుగోలు లేక దీనావస్థ
- వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి
- బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు

పేజీ 2



రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



2

# డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్త

బక్రీద్ పండుగ నేపథ్యంలో.. డిజిటల్ చెల్లింపుల విషయంలో వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఇటీవల కాంచన్‌బాగ్, రాజేంద్రనగర్ పీఎస్‌ల పరిధుల్లో రెండు డిజిటల్ మోసాలు వెలుగులోకి వచ్చాయని సీపీ తెలిపారు.

## పలు జిల్లాలకు వాతావరణ

# శాఖ హెచ్చరికలు

### ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడి

హైదరాబాద్,

తెలంగాణలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మోస్తరు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఆ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు హైదరాబాద్ సహా పలు జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. జనగామ, మహబూబ్‌నగర్, మేడ్చల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రానున్న మూడు గంటల్లో వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల్లో రెండు, మూడు రోజులుగా ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని నెలలుగా ఎండలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇది ఉపశమనం కలిగించినట్లు అయ్యింది. మరోవైపు అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

## సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం




2

హరీష్ రావు ఆరోపణల నుంచి దృష్టి మరల్చే యత్నం తనపై నిందలు మోపి మళ్లీ జైలుకు పంపే కుట్రలు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణ

## పెరుగుతున్న ఎండల తీవ్రత అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచన

దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు.

2



## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

2

కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు పోటెత్తుతున్నారు. పుష్కరఘాట్‌ల వద్ద తెల్లవారు జాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని పవిత్ర స్నానాలు ఆచరించారు.

# త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం

ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తి

జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు

కెటిఆర్ సవాల్‌పైనా మరోమారు ఘాటు విమర్శలు

మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన



ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం అని వివరించారు. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం. ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ న్ చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పంపిణీ జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 10 ఇళ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం. రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సవాల్ విసిరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే ఎక్కువ కడితేనే తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. లేదంటే ఎమ్మెల్యేగా కూడా పోటీ చేయనని పేర్కొన్నారు. మీకంటే ఎక్కువ ఇళ్లు నిర్మిస్తే.. మీరు పోటీకి దూరంగా ఉంటారా? అంటూ కేటీఆర్‌ను పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. వీరిద్దరి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మహానగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు నిరూపించినా.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. మే 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో హైదరాబాద్‌లోని మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. అలాగే జూన్ 1వ తేదీన మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి నిన్న మొన్నటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్‌కు పొంగులేటి స్పష్టం చేశారు. దాంతో మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదరటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి వ్యంగ్యంగా అన్నారు.

## పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్న రేవంత్

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ



చేశారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులపై అలర్ట్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కల్లాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి టార్పాలిన్లను ఇతర అవసరమైన ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే వాతావరణ కేంద్రం బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు వెంటనే స్పందించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## మాజీ సిం విజయన్ ఇంటివద్ద ఉద్రిక్తత

ఈడి అధికారుల కారుపై రాళ్లదాడి

దాడిలో ధ్వంసం అయిన కారు అద్దాలు

అధికారులకు తృటిలో తప్పిన ప్రమాదం

తివనంతపురం అక్షరకలం ప్రతినిధి

:కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా ఆయన నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. వీటిని తీవ్రంగా వ్యతిరేకించిన పినరయి మద్దతుదారులు.. ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో ఈడీ అధికారులపై దాడికి పాల్పడ్డారు. వారి కారు అద్దాలు ధ్వంసం చేశారు. పోలీసులు, కేంద్ర బలగాలు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ వారు వెనక్కి తగ్గకపోవడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దాడి సమయంలో వాహనంలో మహిళా అధికారులు కూడా ఉన్నట్లు సమాచారం. ఆందోళనకారులను సీపీఎం కార్యకర్తలుగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనను ఈడీ తీవ్రంగా పరిగణించింది. ఆందోళనకారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరువనంతపురంలోని థంపనూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలావుంటే కేరళం మాజీ సీఎం పినరయి విజయ్ నివాసంలో ఈడి రెయిడ్స్‌ను వ్యతిరేకిస్తూ ఆయన మద్దతుదారులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. బుధవారం తిరువనంతపురంలో సోదాల అనంతరం తిరిగి వెళుతున్న ఈడీ అధికారుల వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో కొందరు రాళ్లతో వాహనంపై దాడి చేయడంతో కారు అద్దాలు దెబ్బతిన్నాయి. ఈడీ రాక నేపథ్యంలో పినరయి విజయన్ నివాసానికి ఆయన మద్దతుదారులు భారీగా చేరుకోవడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. ఈడీ అధికారుల వాహనాన్ని అక్కడి నుంచి పంపించేశారు. కేంద్ర ప్రభుత్వం కావాలని ఈడి దాడులు నిర్వహిస్తోందని సీపీఎం నేతలు ఆరోపించారు. కొచ్చిన్ మినరల్స్ అండ్ రిటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) కేసులో మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసాలతో సహా కేరళంలోని 10 ప్రాంగణాల్లో ఈడి సోదాలు నిర్వహిస్తోంది. తిరువనంతపురంలోని మాజీ సీఎం విజయన్ ప్రస్తుత నివాసంతో పాటు ఆయన స్వస్థలమైన కన్నూర్‌లోని మరో ప్రాంగణం, మాజీ సీఎం విజయన్ అల్లుడు, మాజీ మంత్రి మొహమ్మద్ రియాజ్‌కు చెందిన నివాసంలో (కోజికోడ్) కూడా ఈడీ రెయిడ్స్ నిర్వహించింది. సోదాల సమయంలో మాజీ సీఎం, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉండగా బయట మద్దతుదారులు నిరసనలకు తెరతీశారు. సెక్యూరిటీ సిబ్బందిపై కొందరు దాడికి దిగే ప్రయత్నం చేయడంతో పార్టీ సీనియర్ నేతలు వారిని అడ్డుకుని శాంతింపజేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మాజీ సీఎం విజయన్ కూతురు వీణా విజయన్‌కు చెందిన ఐటీ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ నుంచి ఎలాంటి సేవలు పొందకుండానే సీఎంఆర్ఎల్ డబ్బులు చెల్లించిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ ఈ రెయిడ్స్ నిర్వహించింది. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ కూడా రంగంలోకి దిగింది. మొత్తం రూ. 2.7 కోట్లు సీఎంఆర్ఎల్ నుంచి ఎక్సాలాజిక్‌కు అందినట్టు ఆరోపణలు వచ్చాయి. ఐటీ సర్వీసులు, కన్స్టలెన్సీ సేవల మాటున ఈ చెల్లింపులు సాగినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇక ఈడీ కేసును కొట్టేయాలంటూ సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కేరళ హైకోర్టు ఇటీవలే తోసిపుచ్చింది. మరోవైపు, ఈ ఆరోపణలను మాజీ సీఎం విజయన్ గతంలోనే కొట్టిపారేశారు. తమ ఇమేజీని దెబ్బతీసే లక్ష్యంగా ఈ ఆరోపణలు పుట్టుకొచ్చాయని చెప్పారు.

## కల్లాల వద్ద దైన్యంగా రైతులు

పంటల కొనుగోలు లేక దీనావస్థ

వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

బిఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలి

పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా అనేక వ్యవసాయ మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న తదితర పంటలు తీవ్రంగా దెబ్బతినడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆపత్కాలంలో రైతన్నలకు భరోసా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పలు మార్కెట్ యార్డుల్లో వడ్లు వర్షానికి కొట్టుకుపోతుంటే రైతన్నలు కన్నీరుమున్నీరు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక సెల్‌ఫోన్‌ల వెలుతురులో రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి పడుతున్న అవస్థలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వల్లే నేడు రైతన్నలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర జాప్యం వల్లే రైతుల ఆరుగాలం కష్టం కళ్లముందే నీళ్లపాలవుతోందని ధ్వజమెత్తారు. ఈ కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని కేటీఆర్ సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తక్షణమే తమ తమ పరిధిలో అకాల వర్షాల వల్ల ప్రభావితమైన అన్ని మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు.

## డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్త

ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బక్రీద్ పండుగ నేపథ్యంలో.. డిజిటల్ చెల్లింపుల విషయంలో వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఇటీవల కాంచన్‌బాగ్, రాజేంద్రనగర్ పీఎస్‌ల పరిధుల్లో రెండు డిజిటల్ మోసాలు వెలుగులోకి వచ్చాయని సీపీ తెలిపారు. కాంచన్‌బాగ్‌లో ఆరుగురు వ్యక్తులు ఒక వ్యాపారితో బేరమాడి, రూ. 5వేలు చెల్లించినట్లుగా చూపించే నకిలీ యాప్ స్క్రీన్‌ను చూపించి రూ. 68వేల విలువైన పశువులతో ఉడాయించారని తెలిపారు. అదేవిధంగా, రాజేంద్రనగర్‌లో నలుగురు వ్యక్తులు రూ. 48వేల విలువైన మేకలను కొనుగోలు చేసి, నకిలీ పేమెంట్ యాప్‌తో బురిడీ కొట్టించారన్నారు. ఖాతాలో డబ్బు జమ కాలేదని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో, మేకలు, గొర్రెల అమ్మకందారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువులను అప్పగించే ముందు, మీ బ్యాంకింగ్ ఖాతాలో బ్యాలెన్స్ నిర్ధారించుకోవాలన్నారు. ఎవరైనా మోసం చేయడానికి ప్రయత్నిస్తే డయల్ 100కు కాల్ చేసి పోలీసు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం

హరీష్ రావు ఆరోపణల నుంచి దృష్టి మరల్చే యత్నం

తనపై నిందలు మోపి మళ్లీ జైలుకు పంపే కుట్రలు

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం పై హరీష్ రావు సంచలన ఆరోపణల నుంచి దృష్టిని మరల్చడానికే మంత్రులు తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మిక సంఘం సమావేశంలో తాను మాట్లాడిన మాటలను వక్రీకరించి తనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీలు డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. సింగరేణిని సీఎం బామ్మర్దికి అప్పగించారని ఆరోపించారు. తనపై తెలంగాణ ఉద్యమంలో 226 కేసులు ఉన్నాయని, సీసీఎస్ డార్క్ సెల్‌తో సహా హైదరాబాద్ నగరంలో అన్ని పోలీస్ స్టేషన్‌లో ఉన్నానని వెల్లడించారు.సింగరేణి కార్మికులు, ప్రజల ఓట్లతో రెండు సార్లు గెలిచాను.ప్రజల దృష్టిని మరల్చడానికి తన వ్యాఖ్యలను చీప్ ట్రిక్ కింద వాడారని విమర్శించారు. సీఎం కార్యాలయం డైరెక్షన్ మేరకు తనను ట్రోల్ చేస్తున్నారని వివరించారు. మరోసారి తనపై కేసు పెట్టి జైలుకు పంపుతారేమోనన్న అనుమానం వ్యక్తం చేశారు . క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా ఇబ్బందులు పెట్టి జైలుకు పంపారని గుర్తు చేశారు. . ఫార్మా కంపెనీని కాలుస్తా అన్న జడ్చర్ల ఎమ్మెల్యేపై, నరుకుతా అన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాగూర్‌పై కేసులు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. నాడు ప్రగతి భవన్‌ను బాంబులు పెట్టి పేల్చాలని పీసీసీ అధ్యక్షుడి హోదాలో మాట్లాడిన రేవంత్ రెడ్డిపై కేసు పెట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్ల ఏ వర్గం సంతృప్తిగా లేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ ప్రభుత్వం తనను టా÷–గ్గ÷ట్ చేసింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి టా÷–గ్గ÷ట్ చేస్తోందని




ఆరోపించారు. శ్రీలంకలో,బంగ్లాదేశ్ లో ప్రజలు తిరగబడునట్లు తెలంగాణలోను ప్రజల తిరుగుబాటు వస్తుందని వెల్లడించారు. సీఎం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించే లోగా రైతుల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ,ఫ్లలె రవికుమార్ , కురువ విజయ్ కుమార్ , తుంగ బాలు , పడాల సతీష్ రాజేష్ ,రవీందర్ రెడ్డి ,హరిబాబు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ఎండల తీవ్రత

అప్రమత్తంగా ఉండాలని ప్రధాని సూచన

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత పెరుగుతోందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు రోజువారీ జీవితంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు పెట్టారు. ముఖ్యంగా శరీరం డీహైడ్రేట్‌కు గురికాకుండా చూసుకోవాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా తాగునీటిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఎండ తీవ్రత ఉన్న సమయాల్లో అవసరం లేకుండా బయట తిరగకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దాహంతో ఉన్న వారికి ఒక గ్లాస్ నీరు అందించాలని, ఇళ్ల ముందు, దుకాణాల బయట మట్టికుండల్లో తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు. ఇతరులకు తాగునీరు అందించే వారిని అభినందిస్తున్నానని ప్రధాని పేర్కొన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రధాని మోదీ సూచించారు.

## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులు

కాళేశ్వరం, అక్షరకలం ప్రతినిధి

కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు భక్తులు పోటెత్తుతున్నారు. పుష్కరఘాట్‌ల వద్ద తెల్లవారు జాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని పవిత్ర స్నానాలు ఆచరించారు. వేద మంత్రోచ్ఛరణలు, హారతులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కాళేశ్వర క్షేత్రం మార్మోగుతోంది. ఈ నెల 21న ప్రారంభం అయిన పుష్కరాల్లో భక్తులు వివిధ ప్రాంతాల న ఉంచి వచ్చి నదీ స్నానం ఆరిస్తున్నారు. ఈ పుష్కర పుణ్య స్నానాలకు తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి హాజరై పుష్కరఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించి, పుష్కరాల ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను గురిం చి వివరించారు. అలాగే దేవాదాయ కమిషనర్ హనుమంతరావు హాజరై పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పుష్కరాల సందర్భంగా శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో సకల ఐశ్వర్య ప్రాసస్థ్యం దుర్గ సూక్త హోమం అత్యంత వైభవంగా జరిగింది. పండితులు వేద మంత్రాల నడుమ హోమ క్రతువులను నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. ఆర్టీసీ సంస్థ సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన బాహుబలి సెట్టింగ్‌ను చూసి మురిసిపో యిన భక్తులు సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు. సరస్వతి పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి మాత, శివుని విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే పిల్లలు ఆడు కోవడానికి ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పిల్లాపాపలతో వచ్చిన భక్తులు ఆహ్లాదాన్ని పొందుతున్నారు. అలాగే అంత్య పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ చూపరులను మంత్రముగ్ధులను చేస్తోంది. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో మంగళ, గురువారాల్లో కాల సర్ప దోశ పూజలు నిర్వహించడం ఆనవాయితీ. పుష్కరాల నేపథ్యంలో ఆ పూజలను తాత్కలికంగా నిలిపివేశారు. పుష్కర స్నానం ఆచరించి ఆలయంలో ముక్తీశ్వరుడిని దర్శించుకుని వెళ్లారు. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వ హించడం ఇక్కడ ప్రత్యేకత. ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని పునీతులవుతారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కల్యాణాన్ని నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నారు.



## మహిళా సాధికారత, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.

ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య.



**అక్షర కలం / ఇల్లెందు**

మహిళా సాధికారత, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం ఇల్లందు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మూడు రోజులకే మహిళా సోదరీమణులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఉచిత విద్యుత్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ?500కే గ్యాస్, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి ఉన్న తేడా ప్రజలందరికీ తెలుసని, ఎన్ని పథకాలు ఇచ్చినా హంగూ, ఆర్భాటం, పబ్లిసిటీ లేకుండా ప్రజా ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 నుండి నూతన పెన్షన్లు, రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డు కలిగిన కోటి 50 లక్షల మందికి ఐదు లక్షల బీమా అమలు చేస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళా సోదరీమణులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, అజ్మీర వంశీ, చిల్లా విజయభారతి, ఎండి కుష్బూ, రాధా కమల్ కోరి, గోపగాని రాజు గౌడ్, ఎండి జాఫర్, ఉల్లంగ విజయలక్ష్మి, నీలపు రమేష్, రంప రమ్య, దండు సారయ్య, నీరుడు ఉపేంద్ర, సోనీ బాయి కోరి, గందే పద్మ, మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మి, ఎస్కే సైదా మియా, కో–ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, పర్రె స్వర్ణలత, హసీనా, అధికారులు మేనేజర్ అంకు షావలి, డీఈ మురళి, టీఎంసీ నాగయ్య, సీఓలు నాజార్, సుగుణ, ఇందూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతులకు భరోసా.. రాయికల్‌లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

**రాయికల్,మే 28(అక్షర కలం):**



రాయికల్ యువజన మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరిశీలించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులతో మాట్లాడిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి మొత్తం మక్కలను కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం రాయికల్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ఏర్పాటైన తర్వాత జరిగిన తొలి సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పట్టణం, మండల పరిధిలోని సమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశం అనంతరం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం ఆహ్వానం మేరకు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఘనంగా సత్కరించారు. గ్రామంలో నిర్వహించిన బీరయ్య పట్నాల కార్యక్రమంలో కూడా ఆయన పాల్గొన్నారు.ఇక రాజనగర్‌లో రూ.8 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన కల్వర్టు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులు,మండల నాయకులు, అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

**అకాల వర్షాలకు రైతులకు ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

**మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల మే 27 (అక్షర కలం)**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ, మెట్ పెల్లి మండలం రామ లచ్చక్క పేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత



అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, జితేందర్ రెడ్డి , తహసీల్దార్ లు , ఎంపిడివోలు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**దేశవ్యాప్తంగా "గాయ్ రక్షక్ దళ్" ఏర్పాటు**

**భారత ఐక్యత కోసం ముస్లింల త్యాగాలు చారిత్రాత్మకం**

**రాజ్యాంగ పరిరక్షణ వేదిక, ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ ఆలీ**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ఖమ్మం: భారతీయ సంస్కృతి, సహజీవన స్ఫూర్తి, మానవతా విలువలకు ప్రతీకగా గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక, ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ ఆలీ పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గోమాత రక్షణ కేవలం ఒక మతానికో, వర్గానికో పరిమితం కాదని, అది భారతీయ సంస్కృతి, జాతీయత, మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా "గాయ్ రక్షక్ దళ్" ఏర్పాటు ద్వారా గోవుల సంరక్షణకు సమగ్ర విధానాలు తీసుకురావాలని సూచించారు. ప్రతి గోశాలకు బీమా సదుపాయం, పశువైద్యులచే ప్రతి 15 రోజులకు వైద్య పరీక్షలు, ప్రత్యేక బీడు భూముల కేటాయింపు వంటి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. "హమ్ గాయ్ భక్షక్ నహీ... గాయ్ రక్షక్ హై" అనే సందేశాన్ని దేశవ్యాప్తంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గోవధ ఫ్యాక్టరీలకు ముస్లింల పేర్లు పెట్టి సామాజిక విద్వేషాలను కొందరు మతోన్మాదులు రెచ్చగొట్టడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. అలాంటి ఫ్యాక్టరీలను నిర్వహించే వారు తమ పిల్లల పేర్లతోనే వ్యాపారాలు కొనసాగించాలని సూచిస్తూ, సమాజంలో పరస్పర గౌరవం, బాధ్యతా భావం పెరగాలని హితవు పలికారు. మతాల పేర్లతో విభేదాలు సృష్టించడం కన్నా, భారతీయులుగా ఐక్యంగా నిలబడటమే దేశానికి శ్రేయస్కరమని అన్నారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో ముస్లిం మహనీయుల పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. జాతీయ జెండా రూపకల్పనలో కృషి చేసిన సూరయ్య త్యాబ్జీ, "జైహింద్" నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన అదిబ్ హసన్ సఫ్రాని, "క్విట్ ఇండియా" నినాదాన్నిచ్చిన యూసుఫ్ మెహర్ ఆలీ, నేతాజీకి విరాళాలు అందించిన అబ్దుల్ హబీబ్ యూసుఫ్ మార్ఫాని, వంటి మహనీయుల సేవలు భారత ఐక్యతకు చిరస్మరణీయమని కొనియాడారు. దేశం అనేది కేవలం భూభాగం కాదని, పరస్పర గౌరవం, సహజీవనం, త్యాగాలతో నిర్మితమైన మహోన్నత భావన అని సయ్యద్ సాదిక్ ఆలీ పేర్కొన్నారు. గోమాత పరిరక్షణతో పాటు భారతీయుల ఐక్యత కోసం అన్ని వర్గాలు కలిసి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో ద్వేషం కన్నా దయ, విభజన కన్నా బంధుత్వం, మతాల మధ్య విభేదాల కన్నా భారతీయత గొప్పదనే సందేశాన్ని ఆయన వ్యాఖ్యలు ప్రతిబింబించాయి. ఈ విలేకరుల సమావేశంలో సయ్యద్ సాదిక్ అలీ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నజీరుద్దీన్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు మహమ్మద్ ఖలీమ్, సైదా, సుభాని, నిజాంపేట్ కార్యదర్శి మున్నా భాయ్, హబీబ్, ఖమ్మం పట్టణ టూ టౌన్ అధ్యక్షులు అల్లా బకాష్, ఎండి. షఫీ, ఎండి. గులాం నబి, సారథి నగర్ రాజ్యాంగ పరిరక్షణ వేదిక కార్యదర్శి ఎండి గౌస్, ఎండి. ఖుద్రతుల్లా, ఎండి. హాది, ఎండి. కలీము భాయ్, ఎండి. అమ్జద్ పాషా, అల్లాభక్ష్, ఎస్కే. ఆరిఫ్ న్యాయవాది, తౌసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తాం

**అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ భరోసా ఇచ్చారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా రైతులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బుధవారం సంగారెడ్డి మండలం కులబ్‌గూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఉన్న ధాన్యం తడిచిందా లేదా అన్న విషయాన్ని స్వయంగా పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని,జిల్లా యంత్రాంగం అన్ని వేళలా రైతులకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. ధాన్యం తూకం వేసిన వెంటనే లారీలతో పాటు అవసరమైతే ట్రాక్టర్ల ద్వారా కూడా రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు ఇబ్బంది కలగకుండా ఏవేని సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జీలకు సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకొని ధాన్యంకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట సంగారెడ్డి తహసీల్దార్ జయరాం ఉన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 27:**



ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, మండల తహశీల్దార్ వనజ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని, ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ప్రతి సంవత్సరం కొనుగోలు లక్ష్యం పూర్తి అయ్యేదని, ఈ సంవత్సరం 4వ తేదీ వరకు 1 లక్ష 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా పెద్దపల్లి లో 2 గోదాములు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడినందున స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడగా లారీలను అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని, 10 ఇసుక లారీలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని, పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తుందని, ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, 500 రూపాయల సన్న రకం వడ్ల బోనస్, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, 51 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 36 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములో 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసే అవకాశం ఉందని, 50 మంది హమాలీలు పనిచేస్తున్నారని, రైస్ మిల్లులు, గోదాముల వద్ద ధాన్యం ప్రక్రియ వేగంగా జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 62 శాతం ట్యాబ్ ఎంట్రీ జరిగిందని, సంబంధిత రైతుల ఖాతాలలో 48 గంటలలో నగదు జమ చేయడం జరుగుతుందని, 3 రోజులలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొక్కజొన్న పంట కొనుగోలు లక్ష్యం 8 వేల 700 మెట్రిక్ టన్నులు కాగా, ఇంకా 3 వేల మెట్రిక్ టన్నుల పంట కొనుగోలు చేయవలసి ఉందని, 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావలసి ఉందని తెలిపారు. గత సంవత్సరం జూన్ 6వ తేదీన ధాన్యం ప్రక్రియ పూర్తి కాగా, ఈసారి మరింత ముందుగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, మండల తహశీల్దార్ తో కలిసి జైపూర్ మండలం టేకుమట్ల లోని కొనుగోలు కేంద్రం, బాలాజీ గోదాము, షెట్ పల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందారం లోని వరలక్ష్మి రైస్ మిల్, సుముఖ గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో ఎద్దు మృతి రైతుకు లక్ష రూపాయల వరకు నష్టం

**జోగులాంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గద్వాల మండలం ఈడిగోనిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కుర్వ లింగన్నకు చెందిన ఎద్దు విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందింది.గ్రామస్థుల వివరాల ప్రకారం, రాత్రి సమయంలో పొలం సమీపంలో తిరుగుతున్న ఎద్దు విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఉదయం గమనించిన రైతు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.మృతి చెందిన ఎద్దు వ్యవసాయ పనులకు ఉపయోగపడేదని, దీని విలువ సుమారు రూ.80 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఉంటుందని రైతు లింగన్న తెలిపారు. ఒక్కసారిగా ఎద్దు మృతి చెందడంతో తాము తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి రైతుకు నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే గ్రామాల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



## డిపాజిట్లు చెల్లించకపోతే ఆత్మ హత్యలే శరణ్యం

**సహారా ఇండియా పరివార్ బాధితులు**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 27:**

సహారా ఇండియా లో తాము చేసిన ఫిక్స్ డిపాజిట్లకు కాల పరిమితి దాటి పోయి 4–5 సంవత్సరాలు కావస్తున్నా సహారా ఇండియా యాజమాన్యం తమ డబ్బులు చెల్లించడం లేదని, తమ డిపాజిట్ డబ్బులను వెంటనే చెల్లించకపోతే తమకు ఆత్మ హత్యలే శరణ్యమని సహారా ఇండియా పరివార్ బాధితులు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో వారు ప్లకార్డులు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సహారా ఇండియా పరివార్ లో కాల పరిమితి దాటిన తమ డబ్బులను వెంటనే చెల్లించాలని, లేనిచో తమకు ఆత్మ హత్యలే శరణ్యం అని , తమ ఆత్మ హత్యలకు పూర్తి భాద్యత సహారా ఇండియా యాజమాన్యానిదే అని తెలిపారు. దేశ వ్యాప్తంగా 13 కోట్ల మంది సహారా బాధితులు ఉన్నారని, వీరికి 1,40,000 వేల కోట్ల రూపాయలు సహారా యాజమాన్యం చెల్లించాలని కానీ ఇప్పటివరకు సహారా బాధితులకు 5,000 వేల కోట్ల రూపాయలను మాత్రమే వారి డిపాజిట్లు చెల్లించాలన్నారు. మిగతా సహారా బాధితులందరికీ వారు కట్టిన పాలసీలు మెచ్యూరిటీ పూర్తయిన వారికి కేంద్రంలోని బిజెపి, ఎన్డిఏ ప్రభుత్వం వెంటనే స్పందించి, ఢిల్లీ లో ఉన్న సెబీ సంస్థ తో సంప్రదించి, సహారా డిపాజిట్ దారులకు డబ్బులు చెల్లించె విధంగా కృషి చేయాలని బిజెపి ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ సైతం స్పందించి, సహారా ఇండియా బాధితుల సమస్యను వెంటనే పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు, గజెల్లి వెంకటయ్య, సహారా బాధితులు పులి కృష్ణ, మురహరి, రమేష్, గంగయ్య, రాజన్న, చారి లు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# మన్నెంకొండలో మరో ఆధ్యాత్మిక ఆకర్షణ

## శ్రీకృష్ణుడి విగ్రహ స్థాపనకు స్థల పరిశీలన

### భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా అభివృద్ధి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, మే 27 (అక్షరకలం):**



రాష్ట్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా పేరుగాంచిన మన్నెంకొండ దేవస్థానం మరింత వైభవాన్ని సంతరించుకోనుంది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న శ్రీకృష్ణ భగవానుడి విగ్రహ స్థాపనకు సంబంధించి బుధవారం స్థల పరిశీలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి టూరిజం శాఖ అధికారులతో కలిసి ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి విగ్రహ స్థాపనకు అనువైన ప్రాంతాలను పరిశీలించారు. విగ్రహం ఏర్పాటు ద్వారా భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా, ఆలయ సౌందర్యం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని పార్కింగ్, విశ్రాంతి కేంద్రాలు, తాగునీటి వసతి, క్యూలైన్లు, పర్యాటక సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన్నెంకొండ దేవస్థానం తెలంగాణలోనే అత్యంత ప్రాచీన, విశిష్ట ఆధ్యాత్మిక కేంద్రాలలో ఒకటిగా నిలిచిందన్నారు. నిత్యం వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. శ్రీకృష్ణుడి విగ్రహ స్థాపనతో ఈ క్షేత్రానికి మరింత ప్రత్యేకత చేకూరుతుందని, యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. అలాగే మన్నెంకొండ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక--పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దేవస్థాన అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. తదనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణం భక్తుల గోవింద నామస్మరణలతో మార్మోగింది. కార్యక్రమం మొత్తం భక్తిశ్రద్ధల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఆలయ చైర్మన్ అలహరి మధుసూదన్, నాయకులు సుధాకర్ రెడ్డి, మల్లు అనిల్ రెడ్డి, కార్పొరేటర్లు, దేవస్థానం అధికారులు, టూరిజం శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంపాదకీయం...

# చాపకింద నీరులా ఎబోలా వ్యాప్తి !

**ఎబోలా వణికిస్తోంది. కరోనా అంత వేగంగా కాకపోయినా మెల్లగా చాపకింద నీరులా విస్తరిస్తోంది. దీంతో ఇప్పుడు ప్రపంచ దేశాలకు కొత్త తలనొప్పి ప్రారంభం అయ్యింది. ఆఫ్రికా దేశాల నుంచి ఇతర దేశాలకు విస్తరించకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించారు. ఇప్పటికే ప్రపంచ దేశాలు అప్రమత్తం అయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అన్ని దేశాలకు హెచ్చరికలు జారీచేసింది. కేవలం వారాల వ్యవధిలోనే మూడు దేశాలకు పాకిన ఎబోలా వందల మందికి సోకింది. భౌగోళికంగా కూడా ఈ వ్యాధి వ్యాపించిన ప్రదేశంలో కట్టడి చేయడం చాలా కష్టమని అంతర్జాతీయ ఆరోగ్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మనుషులకు సోకే నాలుగు రకాల ఎబోలా వైరస్‌ల్లో బుండిబుగ్యో ఒకటి. దీనిని ఉగాండాలోని ఓ పర్వత ప్రాంతంలో తొలిసారి కనుగొన్నారు.**

గతంలో రెండుసార్లు మాత్రమే వ్యాపించడంతో అధికారులు పెద్దగా దృష్టిపెట్టలేదు. ఫలితంగా తాజాగా వ్యాపించిన ప్రదేశంలోని ల్యాబ్ పరీక్షల్లో దీనిని గుర్తించే సౌకర్యం లేకపోవడంతో.. గుర్తించేందుకు జాప్యం జరిగింది. మొదటి దీనిని గుర్తించేందుకు నమూనాను వేల మైళ్ల దూరంలో ఉన్న గవర్నమెంట్ రీసెర్చి ల్యాబ్‌కు పంపాల్సి వచ్చింది. ఈశాన్య కాంగోలోని యుద్ధ ప్రభావిత ప్రాంతమైన ఉగాండా సరిహద్దుల్లో తొలి ఎబోలా కేసు నమోదైంది. అక్కడ ఒక హెల్త్ వర్కర్ వాంతులు, జ్వరంతో చికిత్స తీసుకొని కొన్ని రోజుల్లోనే మరణించారు. ఆ తర్వాత ఆ మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఇంటికి తరలించారు. దానిని తాకిన చాలా మందికి కొన్నాళ్లకే ఎబోలా లక్షణాలు బయటపడ్డాయి. వైరస్ సోకిన వారికి కొన్ని వారాలపాటు వ్యాధి లక్షణాలు బయటపడకపోవడంతో ఎక్కువ మందికి సోకే అవకాశం కలుగుతోంది. వ్యాధి వ్యాపించిన ప్రదేశం కాంగోలో ప్రధాన మైనింగ్ కేంద్రం కావడంతో జనాభా రద్దీ అధికంగా ఉంటుంది. దీంతో 2018లో ఎబోలా వ్యాపించిన సమయంలో దానిని కట్టడి చేయడానికి ఏకంగా రెండేళ్ల సమయం పట్టింది.ఎబోలాలో జైర్ అనే స్ట్రెయిన్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. దీంతో పోలిస్తే బుండిబుగ్యో ఎబోలా వైరస్ కొంచెం నెమ్మదిగానే తన సంఖ్యను పెంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో 2014లో 11,300 మంది ప్రాణాలు తీసింది జైర్ వేరియంట్. ఇది చరిత్రలోనే అతిపెద్ద ఎబోలా వ్యాప్తి. దీంతో పోలిస్తే బుండిబుగ్యో వేరియంట్ సోకిన వారిలో 30? మంది మాత్రమే ప్రాణాలు కోల్పోయారు. కాకపోతే దీనికి ఇప్పటి వరకు ఎలాంటి వ్యాక్సిన్, చికిత్స లేకపోవడం ఇబ్బందికరంగా మారింది.ఈశాన్య కాంగోలోని ఇటూరి ప్రావిన్స్‌లో ఎబోలా వేగంగా వ్యాపిస్తోంది. రోజు రోజుకూ మృతులసంఖ్య పెరుగుతుండటంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ బుండిబుగ్యో ఎబోలాను అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకరమైన పబ్లిక్ హెల్త్ ఎమ్జర్గ÷న్సీగా ప్రకటించింది. ప్రస్తుతం కాంగో, ఉగాండ, దక్షిణ సూడాన్‌లలో వ్యాప్తి తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. మరోవైపు భారత ప్రభుత్వం కూడా బుండిబుగ్యో ఎబోలాపై అప్రమత్తమైంది. ప్రజలు అత్యవసరమైతే తప్ప కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాలకు ప్రయాణించవద్దని హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఇపపటివరకు కాంగోలో మొత్తం 867 మందికి ఈ వ్యాధి వ్యాపించగా.. 204 మరణాలు నమోదయ్యాయి. ఎబోలా ఎఫెక్ట్ భారత్‌పైనా పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఈ నెలాఖరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన నాల్గవ 'ఇండియా-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్' వాయిదా పడింది. ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ప్రస్తుతం కలకలం రేపుతున్న ఎబోలా వైరస్ వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మరోవైపు ముందస్తు జాగ్రత్తగా కేంద్ర ఆరోగ్య శాఖ దేశవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించింది. ముందుగా నిర్దేశిరచిన షెడ్యూల్ ప్రకారం 4వ ఇండియా-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్ మే 28 నుంచి మే 31 వరకు న్యూఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ క్లిష్ట సమయంలో ఆఫ్రికా దేశాలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని తెలియజేసిందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'ఆఫ్రికా సీడీసీ' నేతృత్వంలో జరుగుతున్న ప్రజారోగ్య సన్నద్ధత, అత్యవసర పరిస్థితుల నియంత్రణ ప్రయత్నాలకు భారత్ తన వంతు సాంకేతిక, వైద్య సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఎబోలా వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్ అంతర్జాతీయ ప్రయాణికులకు కీలకమైన హెల్త్ అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారు లేదా ఆయా దేశాల మీదుగా ప్రయాణించి భారత్‌కు వచ్చే వారు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే తమ ఆరోగ్య పరిస్థితిని అధికారులకు నివేదించాలని ఆదేశించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 'హై-రిస్క్'గా వర్గీకరించిన డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. ఎబోలా లక్షణాలు ఉన్నా లేదా బాధితులతో పరిచయం ఉన్నా ప్రయాణికులు స్వచ్ఛందంగా విమానాశ్రయ ఆరోగ్య అధికారులకు




తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి భారతదేశంలో ఎక్కడా ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని అధికారిక వర్గాలు స్పష్టం చేశాయి. డబ్ల్యూహెచ్ఓ సూచనల ప్రకారం ప్రభుత్వం అన్ని ముందస్తు నివారణ చర్యలను తీసుకుంటోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎబోలా నివారణకు అవసరమైన సన్నద్ధతతో ఉండాలని కేంద్రం ఆదేశించింది. 'ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం.. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

# అన్నదాతలను అగం చేస్తున్న అకాల వర్షం....

### - ఒకవైపు లారీల కొరత.... - మరోవైపు వర్షంతో బాధ....

**మెదక్/ కొల్చారం మే27(అక్షరకలం):-**





రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకోవడానికి అరిగోష పడుతున్నారు. ఒకవైపు రైతులను వెంటాడుతున్న అకాల వర్షం, మరోవైపు లారీల కొరత, మరోవైపు వర్షం బాధ, ఏ క్షణాన ఏం జరుగునో తెలియని పరిస్థితి రైతులకు తప్పని తిప్పలు. అన్నమో రామచంద్రా అంటూ అన్నదాతలు హరిగోశ పడుతున్నారు. కొల్చారం మండలంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి అన్నదాత పండించిన పంట తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రంలో కాంట చేసిన సంచులు, రాసి కుప్పల చెట్టు నీళ్లు చేరడంతో రైతులకు ఎటు తోచని పరిస్థితి నెలకొంది. ఏం పాపం చేసాం దేవుడా పంట పండించడమే పాపమా అంటూ రైతులు వారి బాధను వెళ్ళబోసుకున్నారు. అధికారులకు వస్తున్నారు పోతున్నారు, ఏం సారు లారీలు ఎప్పుడు వస్తాయంటే రేపు తప్పకుండా పంపిస్తామని చెప్పి వారి సమయాన్ని వృధా చేయకుండా అలా వెళ్ళిపోతున్నారని రైతులు వాపోతున్నారు. మండలంలోని రాత్రి కురిసిన వర్షానికి కొల్చారం, రంగంపేట, సంగాయిపేట, తుక్కాపూర్, కోనాపూర్, వై మాందాపూర్, వరిగుంతం, చిన్నగనాపూర్, గ్రామాలలో వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఇప్పటికైనా జిల్లా పోరా సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ యజమానులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

# పోలీసు ఉద్యోగ బాధ్యతల మధ్య కుమార్తెల భవిష్యత్తుకు బాటలు వేసిన నాన్న.....

- తండ్రి కలలకు రూపం ఇచ్చిన కుమార్తెలు....
- కష్టం, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమే.....
- ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచిన తాజుద్దీన్....
- ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఇద్దరు కుమార్తెలను ఘనంగా సన్మానించిన ఎస్పీ శ్రీనివాసరావు....

**మెదక్ /కొల్చారం మే 27(అక్షరకలం):-**



కలలు కనడం ప్రతి ఒక్కరికీ సాధ్య కానీ ఆ కలలను నిజం చేయడానికి జీవితాన్నే అంకితం చేసే తల్లిదండ్రులు చాలా అరుదు. అలాంటి ఓ తండ్రి కష్టం, పట్టుదల, త్యాగానికి ప్రతీకగా నిలిచిన సంఘటన మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో హృదయాలను హత్తుకుంది.మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎండీ తాజుద్దీన్ కుమార్తెలు డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు ఎంబీబీఎస్ పూర్తి చేసిన సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు వారిని జిల్లా పోలీస్ కార్యాలయానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. చిన్న గ్రామమైన చేగుంటలో జన్మించి, సాధారణ కుటుంబ పరిస్థితుల్లో పెరిగిన ఈ ఇద్దరు కుమార్తెలు స్థానిక పాఠశాలలోనే చదువుకుని, అనంతరం ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లి కఠోర శ్రమతో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. గ్రామీణ ప్రాంతంలో పరిమిత వనరులు ఉన్నప్పటికీ పట్టుదలతో ముందుకు సాగి వైద్య విద్యను పూర్తిచేయడం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం అంటే నిత్యం ఒత్తిడి, బాధ్యతలు, కుటుంబానికి దూరంగా సేవలు అలాంటి పరిస్థితుల్లో కూడా తన కుమార్తెల భవిష్యత్తు కోసం ఎండీ తాజుద్దీన్ చేసిన కృషి అభినందనీయము. తండ్రి కలలను పిల్లలు నిజం చేసిన ఈ ఘటన ప్రతి కుటుంబానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన డా. సమీరా సహేతాజ్, డా. సానియా సహేతాజ్‌లు భావోద్వేగానికి గురయ్యారు. మా కలలను నిజం చేయడానికి మా నాన్న ఎన్నో కష్టాలు పడ్డారు. పని ఒత్తిడి ఎంత ఉన్నా, మమ్మల్ని చదివించాలనే తపన ఆయనలో ఎప్పుడూ తగ్గలేదు. హైదరాబాద్ నుంచి మెదక్ వరకు రాత్రింబవళ్లు ప్రయాణాలు చేసినా, అలసటను బయటపెట్టలేదు. మాకు ధైర్యం చెప్పి, ముందుకు నడిపించారు అని కన్నీటి కళ్లతో తెలిపారు. మా కోసం తన సంతోషాలను పక్కన పెట్టి, మా భవిష్యత్తు కోసం ప్రతి క్షణం కష్టపడ్డారు. ఈ రోజు మమ్మల్ని సమాజం డాక్టర్లు అని గౌరవిస్తే ఆ గౌరవానికి అసలైన అర్హుడు మా నాన్నే. మా విజయాల వెనుక ఉన్న ప్రతి కష్టం ఆయనదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలెందర్, ఆర్ఎస్సై నరేష్, రైటర్ శ్రవణ్, సిబ్బంది ఉన్నారు.

# హైడ్రాలిక్, ఎలక్ట్రో - మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

పోలీసు వాహనాల నిర్వహణను మెరుగుపరచడానికి, మరమ్మతులను వేగవంతం చేయడానికి యంటి సెక్షన్ వర్క్ షాప్‌లో ఏర్పాటు చేసినహైడ్రాలిక్, ఎలక్ట్రో - మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం రోడ్లపై తిరగడం వల్ల వచ్చే వాహన మరమ్మతుల కోసం మెకానిక్ వర్క్ షాప్ లలో గంటల తరబడి కాకుండా నిమిషాల్లో సిద్ధమయ్యే విధంగా వెహికల్ లిఫ్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. దీనివల్ల పోలీస్ శాఖ వాహనాల జీవితకాలం పెరగడమే కాకుండా, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏఆర్ ఏసీపీ లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్ పాల్గొన్నారు.



# పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన నైనారపు తన్మయి నీ అభినందించిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళిత రత్న మరియు ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా.


**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం నగరం 32 వ డివిజన్ జహీర్ పుర గుట్టల బజార్ లో నివాసముంటున్న నైనారపు ప్రసాద్ లక్ష్మీ ప్రసన్న కూతురు నైనారపు తన్మయి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదివి ఎస్ ఎస్ సి పరీక్షలకు ప్రిపేర్ అయ్యి 548 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారు నైనారపు ప్రసాద్ కూతుర్ని తీసుకొని డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు నైనారపు తన్మయిని శాలువా కప్పి స్వీట్లు తినిపించి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారుఈ సందర్భంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయానికి పేదరికం ఎప్పుడు అడ్డు కాదని, పట్టుదలతో విజయాలను సాధించవచ్చని ఉన్నతరంగాలకు వెళ్లగలమని ఆయన అన్నారు. తల్లిదండ్రులు మధ్యతరగతి ఎస్సీ మాదిగ కుటుంబానికి చెందిన వారు వారి కూతుర్ని చదివించినందుకు వివిధ కు లో సంఘాలు ప్రజా సంఘాలు ప్రముఖులు అందరూ అభినందించినారు పై చదువుల విషయంపై ఖమ్మం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఉచిత విద్యని అందించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని చదివించాలని విజ్ఞప్తి చేయనున్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కుక్కల రామకృష్ణ ఆర్కే దళిత రత్న పగిడి ముక్కుల విజయ్ కుమార్ దళిత రత్న రఘునాథపాలెం మండల అధ్యక్షులు కాంపాటి ఉపేందర్ దళితరత్న దుబాయ్ శ్రీను రైల్వే ఉద్యోగి టీఎంహెచ్డీ నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లిగుండ్ల ముత్తయ్య స్థానిక డివిజన్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నగర నాయకులు తోళ్ళ రాకేష్ తంబర్ల వెంకట కర్ణ తోళ్ళ శివ రవి గోపి తదితరులు పాల్గొన్నారు



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# అర్జున్ టెండూల్కర్‌ను చూసి ఎమోషనల్ అయిన సారా!



సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ కుమారుడు, యువ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్జున్ టెండూల్కర్ ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు తరపున బరిలోకి దిగాడు. లక్నో హోమ్ గ్రౌండ్ అయిన ఏకనా స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా ఆయన ఈ సీజన్‌లో తన మొదటి మ్యాచ్ ఆడాడు. తన అరంగేట్రం మ్యాచ్‌లోనే ఆకట్టుకునే ప్రదర్శన చేసిన అర్జున్‌పై ఆయన తండ్రి సచిన్ టెండూల్కర్, సోదరి సారా టెండూల్కర్ సోషల్ మీడియా వేదికగా భావోద్వేగంతో కూడిన ప్రశంసల జల్లు కురిపించారు. భారీ స్కోర్లు నమోదైన ఈ ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లో అర్జున్ టెండూల్కర్ తన నాలుగు ఓవర్ల కోటాలో 36 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టాడు. పంజాబ్ కింగ్స్ పరుగుల వేగానికి అడ్డుకట్ట వేస్తూ, ప్రమాదకరంగా మారుతున్న ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌ను ఒక పదునైన యార్కర్‌తో హడలెత్తించాడు. చివరకు ఎల్బీగా అవుట్ చేశాడు. ఈ క్రమంలో ఐపీఎల్ 2026లో తొలి వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. తన తమ్ముడు అర్జున్ సాధించిన ఈ విజయాన్ని చూసి సోదరి సారా టెండూల్కర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అర్జున్ ఫోటోలను పంచుకుంటూ ఒక హృదయపూర్వక నోట్ రాశారు. "నువ్వు ఈ ప్రపంచంలోని అత్యుత్తమ విజయాలన్నింటికీ అర్హుడివి నా బుజ్జి తమ్ముడా. నీ కఠిన శ్రమ, ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొనే నీ సామర్థ్యం, మరియు వీటన్నింటి మధ్య నువ్వు ప్రదర్శించిన ఓర్పును చూస్తుంటే నాకు చాలా చాలా గర్వంగా ఉంది. నిన్ను ఎప్పటికీ ఇలాగే ప్రేమిస్తూనే ఉంటాను" అంటూ సారా టెండూల్కర్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చారు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఈ సీజన్ లీగ్ దశలో ఆడుతున్న చివరి మ్యాచ్ వరకు అర్జున్ టెండూల్కర్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం రాలేదు. అయినప్పటికీ పట్టుదలతో ఎదురుచూసిన కొడుకు ఓర్పును తండ్రి సచిన్ టెండూల్కర్ ప్రత్యేకంగా అభినందించారు. "వెల్ డన్ అర్జున్.

# ప్లేఆఫ్స్‌కు రంగం సిద్ధం..

ఐపీఎల్ 2026 సీజన్ ప్లేఆఫ్స్ రేసు ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత పోరులో ముంబై ఇండియన్స్‌పై రాజస్థాన్ రాయల్స్ 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో రాజస్థాన్ రాయల్స్ పాయింట్ల పట్టికలో టాప్-4 లో నిలిచి చివరి ప్లేఆఫ్స్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్లతో తీవ్ర పోటీ నెలకొన్నప్పటికీ, రాజస్థాన్ అద్భుత ప్రదర్శనతో ఆ రెండు జట్లను రేసు నుండి పూర్తిగా తప్పించింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లతో కలిసి రాజస్థాన్ రాయల్స్ నాకౌట్ దశకు చేరుకోవడంతో ఈ సీజన్ లీగ్ మ్యాచ్‌ల ఉత్కంఠ ముగిసింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు జోఫ్రా ఆర్చర్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్‌లో కేవలం 15 బంతుల్లోనే 32 పరుగులు బాదడమే కాకుండా, బౌలింగ్‌లో 4 ఓవర్లలో 17 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత ఓవర్లలో 205 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో ముంబై ఇండియన్స్ 175 పరుగులకే పరిమితమైంది. ముంబై బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ 60 పరుగులతో ఒంటరి పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. మే 26 తేదీన ధర్మశాల వేదికగా జరిగే క్వాలిఫైయర్-1 మ్యాచ్‌లో పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రెండో స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఆ తర్వాత మే 27 తేదీన ముల్లాన్‌పూర్‌లో జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో మూడో స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో నాలుగో స్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ ఢీకొంటుంది. ఇందులో ఓడిన జట్టు టోర్నీ నుండి నిష్క్రమిస్తుంది. ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు, క్వాలిఫైయర్-1 లో ఓడిన జట్టుతో మే 29 తేదీన ముల్లాన్‌పూర్‌లోనే క్వాలిఫైయర్-2 మ్యాచ్ ఆడుతుంది.




# అదరగొట్టిన అర్జున్ టెండూల్కర్..

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ లక్నో సూపర్ జెయింట్స్ తరపున అరంగేట్రం చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 )లో భాగంగా శనివారం పంజాబ్ కింగ్స్ తో జరిగిన పోరులో అతడు ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఆడాడు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ నెగ్గి ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. 2025 వరకు కూడా అర్జున్ టెండూల్కర్ ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఒకటి రెండు మ్యాచ్‌లు కూడా ఆడాడు. అయితే 2026 సీజన్‌కు ముందు ట్రేడ్ ద్వారా లక్నో సూపర్ జెయింట్స్‌కు మారాడు. రంజీల్లో కూడా ముంబై తరుపున అవకాశాలు రావడం లేదనే ఉద్దేశంతో గోవాకు అర్జున్ టెండూల్కర్ మారాడు. ఇక లక్నోకు మారిన తర్వాత కూడా అర్జున్ టెండూల్కర్‌కు వెంటనే అవకాశాలు రాలేదు. తొలి 13 మ్యాచ్‌లకు అతడు డ్రింక్స్ మోస్తూ కనిపించాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# నెట్‌ఫ్లిక్స్‌లో ధనుష్ కర

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'కర' సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ అదిరిపోయే వార్త చెప్పింది. థియేటర్లలో సందడి చేసిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే మే 28 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కానుందనే వార్తలు వినిపించగా.. తాజాగా ఈ మూవీ భాషల విషయంలో కూడా అధికారిక స్పష్టత వచ్చింది. కేవలం తమిళ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులను దృష్టిలో పెట్టుకుని నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అందుబాటులోకి తీసుకురానుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో కూడా ఈ సినిమాను మే 28 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేయడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.

# లక్కీ ఛార్మ్ త్రిష

## ముగ్గురు హీరోలకు బ్లాక్ బస్టర్లు

సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న త్రిష మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. వరుసగా కోలీవుడ్ స్టార్ హీరోల కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఆమె భాగం కావడం ఇప్పుడు అభిమానుల మధ్య ఆసక్తికర చర్చకు దారితీసింది. దీంతో 'త్రిష లక్కీ ఛార్మ్' అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఇటీవల ఓ అభిమాని సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ విపరీతంగా వైరల్ అయింది. ప్రముఖ హీరోలు అజిత్, విజయ్, సూర్య కెరీర్‌లలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో త్రిష హీరోయిన్‌గా నటించడాన్ని ప్రస్తావిస్తూ.. 'వారి బ్లాక్‌బస్టర్ విజయాల వెనుక త్రిష మ్యాజిక్ ఉంది' అంటూ రాసుకొచ్చాడు. ఈ పోస్టును త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీతో స్పందించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ప్రస్తుత తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో త్రిష నటించిన 'లియో' సినిమా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రం 2023లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. విజయ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఇది నిలిచింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కూడా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ రూపొందించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో త్రిష కీలక పాత్రలో నటించింది. ఈ సినిమా రూ.248 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అజిత్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ హిట్‌గా నిలిచినట్లు ప్రచారం జరుగుతోంది. కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న సూర్య.. 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు') సినిమాతో మళ్లీ విజయాన్ని అందుకున్నాడు. ఈ చిత్రంలో త్రిష లాయర్ ప్రీతి పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు సమాచారం. ఈ మూడు సినిమాల్లో కూడా త్రిష హీరోయిన్‌గా కనిపించడంతో.. అభిమానులు ఆమెను 'లక్కీ ఛార్మ్' అంటూ ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం త్రిష తెలుగులో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తోంది. దర్శకుడు వశిష్ట మల్లిడి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఆమె అవని పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాపై కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.





# పర్సెంటేజీల కోసం ఎగ్జిబిటర్ల ఆందోళన

## రంగంలోకి దిగిన మెగాస్టార్ చిరంజీవి

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో గత కొన్ని రోజులుగా నిర్మాతలు, సింగిల్ స్క్రీన్ థియేటర్ల యజమానుల మధ్య కొనసాగుతున్న వివాదం ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. కలెక్షన్లలో వాటా పద్ధతి అయిన 'పర్సంటేజ్ సిస్టమ్' అంశంపై రెండు వర్గాల మధ్య విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, పరిశ్రమలో పెద్దదిక్కుగా భావించే మెగాస్టార్ చిరంజీవి ఈ సమస్య పరిష్కారానికి స్వయంగా ముందుకు వచ్చారు. తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ ప్రతినిధులు చిరంజీవిని ఆయన నివాసంలో కలవనున్నట్లు సమాచారం. ప్రస్తుతం మల్టీప్లెక్స్‌లలో కలెక్షన్ల ఆధారంగా పర్సంటేజ్ షేరింగ్ విధానం అమలులో ఉంది. అయితే సింగిల్ స్క్రీన్ థియేటర్ల విషయంలో మాత్రం పాత ఫిక్స్‌డ్ రెంటల్ పద్ధతినే కొనసాగిస్తున్నారని ఎగ్జిబిటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల ప్రభావం, విద్యుత్ ఛార్జీల పెరుగుదల, నిర్వహణ ఖర్చులు భారీగా పెరగడం వల్ల సింగిల్ స్క్రీన్ థియేటర్ల పరిస్థితి క్లిష్టంగా మారిందని వారు చెబుతున్నారు. సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా ఒకే స్థిర అద్దె చెల్లించాల్సి రావడం తమపై తీవ్ర ఆర్థిక భారం పెడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అధైర్య పడొద్దు అండగా నేనున్నా..

సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



అక్షరకలం చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షం,ఈదురు గాలుల వల్ల గ్రామంలోని చెట్లు,ఇండ్లపై కప్పులు,కరెంటు స్తంభాలు కూలడంతో ఎక్కడ తక్షణ సహాయం అందాలో అక్కడ అధికారులకు, గ్రామపంచాయతీ సిబ్బంది ని ఏర్పాటు చేశారు.అలాగే 8,9,10,11, వార్డులలో ప్రజా సమస్యలు తెలుసుకొనికి మార్నింగ్ వాక్ చేస్తూ వార్డులలో ప్రజల సమస్యలు ప్రజల వద్దకు వెల్లి వారి సమస్యలు తెలుసుకుని మీ సమస్యలను వెంటనే తీర్చేందుకు నేను ఉన్నాను అని చెప్పి,సంస్థాన్ నారాయణపురం మరింత అభివృద్ధి పదంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్లు సురపల్లి వెంకటేష్,సింగం భిక్షపతి,చింతల శైలజ సత్యనారాయణ,బల్గురి శివ,కారోబార్ పున్నం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రాచకొండ రమేష్ బాబు,పత్రికా విలేఖరి సింగం కృష్ణ,భూపనీ బలరాం,బద్దుల పెద్ద మురళి యాదవ్,మారగోని శంకర్ గౌడ్,జెట్టి కృష్ణ,గ్రామస్తులు,తదితరులు,పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మరుంధ్వతి మాత ఆలయ కత్తెర కప్పు ముహూర్త కార్యక్రమం

---కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి






అక్షరకలం చౌటుప్పల్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేశ్వర మాతృమూర్తి అయిన శ్రీ శ్రీ మర్భంధ్వతి మాత దేవాలయం, పై కప్పు (కత్తెర కప్పు) వేయడానికి మంచి ముహూర్తము వేద పండితులు నిర్ణయించినారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి విచ్చేసి గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సురపల్లి జెన్నయ్య, సూరపెల్లి వెంకటేశం (లల్లీ), నాలుగో వార్డ్ మెంబర్ సూరపెల్లి వెంకటేశం, మాజీ వార్డ్ మెంబర్ వంగరి రఘు,దువ్వ అంజయ్య, దోర్నాల బిక్షమయ్య,మానుపూరి దాసు,పత్రికా విలేఖరి సింగం కృష్ణ,దోర్నాల శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దుల మురళి యాదవ్,కాంగ్రెస్ పార్టీ యూత్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు అంజయ్య,చిలువేరు శ్రీను,కొండ నవీన్ గౌడ్, రామకృష్ణ, తదితరులు,పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా ఖుర్బానీ లో గోవు లను కోయ వద్దు

అక్షరకలం కోదాడ

బక్రీద్ పర్వదినం సందర్భంగా ఖుర్బానీ లో గోవులను కోయ వద్దని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాద్రి సాహెబ్ అన్నారు. బుధవారం కోదాడ పెద్ద మసీదులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గోవులను వధించ వద్దని ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను ముస్లింలందరూ పాటించాలని పిలుపునిచ్చారు. జాతీయస్థాయిలో మత పెద్దలు ఈ నిర్ణయం తీసుకున్నారని వారి నిర్ణయం మేరకు గోవులను కుర్బానీ ఇవ్వ వద్దన్నారు. ఆవును జాతీయ జంతువుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సర్వ మతాలను గౌరవించాలని, ఎవరి మనోభావాలను దెబ్బతీయ వద్దని అన్నారు. భారతదేశం లౌకిక భారతదేశం అని, దేశంలో అందరూ అన్నదమ్ముల వలె కలిసి ఉండాలన్నారు. బక్రీద్ పర్వదినాన్ని ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించ వద్దన్నారు. ఈ సమావేశంలో మత పెద్దలు ఎస్ కే ముఫ్తీ అతహర్,మౌలానా అహమ్మద్ నాద్వి,మౌలన అయూబ్, మౌలన హామీ ద్, మౌలానా అతహార్,ఆఫీస్ సిరాజ్, ముక్తి అబ్దుల్ ఖాదిర్, షమ్మీ, జహీర్,కాజా, బాబు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు పురస్కారం-కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి

అక్షరకలం చౌటుప్పల్

మునుగోడు క్యాంపు కార్యాలయంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థులకు నగదు బహుమతి పురస్కారం కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, లక్ష్మి దంపతులు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివి ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు నగదు బహుమతి పురస్కారం అందించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో అన్నిటికంటే పెద్ద ఆస్తి విద్య,చదువుతోపాటు సంస్కారం ముఖ్యం అని అన్నారు.మేము చేసే ఈ సహాయంతో మీరు వృద్ధి చెంది ఎంతో మందికి సహాయపడాలి.ఎవరికి ఎటువంటి సహాయం కావాలన్నా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ మీతో ఉంటుందాని,ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులని బాగా చూసుకోవాలి, మీడియాలో కార్పొరేట్ కళాశాల ర్యాంకులు కాదు మునుగోడు ప్రభుత్వ పాఠశాలల ర్యాంకులు చూడాలి అని విద్యార్థులకు పిలుపునిచ్చారు.అదేవిధంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవే చేసే అదృష్టం కల్గించిన భగవంతుడికి రుణపడి ఉంటా అన్నారు.గ్రామాలలో తిరిగి ప్రభుత్వ బడుల పరిస్థితులను చూస్తే దారుణంగా ఉంది.కనీస వసతులు లేక విద్యార్థుల అవస్థలు అంతఇంత కాదు,వసతులను చూసి పేద విద్యారుల కోసం నియోజకవర్గాలలో ప్రోత్సాహ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్న.రానున్న రోజుల్లో విద్యకి వైద్యానికి ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేస్తున్న.విద్య,వైద్యం కోసం ప్రభుత్వంతో పోరాటం చేస్తా,కమిషన్ల పేరుతో కాంట్రాక్టులను పెంచడం కాదు,పేద విద్యార్థులకు కోసం బడ్జెట్లు పెంచాలి అన్నారు.పోషకాలతో కూడిన ఆహారం లేక పిల్లలలో ఎదుగుదల లేదు.హాస్టల్స్ లో తిరుగుతుంటే నీళ్ళ చారు,నీళ్ళ పప్పు పెడుతున్నారు,మునుగోడు నియోజకవర్గంలో 18 హాస్టల్స్ ఉన్నవి ఎక్కడ కూడా మెరుగైన వసతులు లేవు,సొంత నిధులతో మర్రిగూడలో కోట్ల రూపాయలు పెట్టి వసతులు ఏర్పాటు చేశాం,ప్రభుత్వం అన్ని వసతులు కల్పించాలాంటే ప్రభుత్వం దగ్గర నిధులు ఉండవు,మన శక్తి తో ఎంతో కొంత పేదవారికి సహాయం చేయాలి.ఇప్పటి వరకు 77 లక్షల 77 రూపాయలు ప్రోత్సాహకాలు అందించాం,సుశీలమ్మ ఫౌండేషన్ తో రెండు వేయిల మందికి కంటి ఆపరేషన్స్ చేయించాం,కోట్లు ఖర్చు పెట్టి ఓల్డ్ ఏజ్ హోం పట్టించామన్నారు.కష్టపడే విద్యార్థులకు ఫౌండేషన్ అండగా ఉంటుంది.నిరుపేద కుటుంబాలలో చదువుకునే స్థోమత లేని విద్యార్థులకు ఫౌండేషన్ అండగా ఉంటుందని,రాష్ట్రం లో విద్యలో మునుగోడు నియోజకవర్గంల ముందుండేల కష్టపడాలి,సోషల్ మీడియాకు ఆకర్షితులై పిల్లలజీవితాలు చిత్తైపోతున్నాయి.తల్లిదండ్రులు పిల్లలని ఎప్పటికప్పుడు గమనిస్తూ కంటికిరెప్పలాగా చూసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల ు,తల్లిదండ్రులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అభిమానులు,త దితరులు, పాల్గొన్నారు.




# నార్కట్‌పల్లిలో బైకులు, మేకల దొంగల అరెస్ట్ .. 7 బైకులు, ఒక కారు స్వాధీనం

అక్షర కలం : ?నార్కట్‌పల్లి



విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి బైకులు, మేకల దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతర్రాష్ట్ర దొంగను, అతనికి సహకరిస్తున్న ఒక మైనర్ బాలుడిని నార్కట్‌పల్లి పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 20,000 నగదుతో పాటు 7 మోటార్ సైకిళ్ళు, దొంగతనాలకు ఉపయోగించిన ఒక బ్రీజా కారును స్వాధీనం చేసుకున్నట్లు నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శివరాం రెడ్డి కేసు వివరాలను తెలుపుతూ ?నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు జిల్లాలో పెరుగుతున్న బైకులు దొంగతనాలు, పశువుల దొంగతనం కేసులపై నార్కట్‌పల్లి పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారని తెలిపారు. ఈ క్రమంలో బుధవారం (27-05-2026) ఉదయం 9:00 గంటల ప్రాంతంలో నార్కట్‌పల్లి గ్రామ శివారులోని నల్లగొండ రోడ్డు ఫ్లైఓవర్ సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ?ఆ సమయంలో నంబర్ ప్లేట్ లేని ఒక హీరో ప్యాషన్ ప్రో బైక్‌పై అనుమానాస్పదంగా వస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి విచారించగా, గత నెల 8వ తారీఖున న అమ్మనబోలు గ్రామానికి చెందిన జటంగి మహేష్ ఇంటి ముందు పార్క్ చేసి పోయిన బైక్ యా05జూ5082 గా గుర్తించారు గుర్తించారని తెలిపారు. పట్టుపడ్డ నిందితులలో?గువ్వల శబరీష్ (29) , ?ఒక మైనర్ బాలుడు పట్టుబడ్డారు. గతంలో గువ్వల శబరీష్ నల్లగొండ జిల్లాలో 18 కేసులు, ఇతర రాష్ట్రాల్లో 3 కేసుల్లో నిందితుడిగా ఉండి జైలుకు వెళ్లి వచ్చాడు జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత సులభంగా డబ్బు సంపాదించి జల్సాలు చేయాలని ఇద్దరూ ప్లాన్ చేశారు. హైదరాబాద్‌లో ఒక బ్రెజ్జా కారును అద్దెకు తీసుకుని, పగటిపూట గ్రామ శివారుల్లో తిరుగుతూ రేకీ నిర్వహించేవారని ?రాత్రి వేళల్లో మేకలు, గొర్రెల దొడ్ల వద్దకు వెళ్లి వాటిని దొంగిలించి కారులో తరలించేవారని అనంతరం వాటిని గుంటూరు జిల్లా నల్లపాడు సంతలో గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయించి వచ్చిన డబ్బుతో విలాసవంతమైన జీవితం గడిపేవారు. అలాగే, ఇళ్ల ముందు పార్క్ చేసిన బైకుల తాళాలు విరగ్గొట్టి దొంగిలించి, వాటికి ఫేక్ నంబర్ ప్లేట్లు తగిలించి అవసరమైన వారికి విక్రయించే వారిని పేర్కొన్నారు. నిందితులను విచారించగా ?నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2 బైకులు, 1 మేక దొంగతనం. ?దేవరకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 1 బైక్ దొంగతనం. కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2 బైకుల దొంగతనం. ?నల్లగొండ రూరల్ స్టేషన్ పరిధిలో 1 మేక దొంగతనం.?అచ్చంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 1 బైక్ దొంగతనం. ?నెల్లూరు పట్టణంలో 1 బైక్ దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నారని తెలిపారు ?నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ విష్ణుమూర్తి, పోలీస్ కానిస్టేబుళ్లు సత్యనారాయణ, గిరిబాబు, సాయిలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత

## స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్

## నల్గొండ జిల్లా చిన్నకాపర్తిలో ఉపాధి హామీ, జలశక్తి అభియాన్ పనుల పరిశీలన

## డిసెంబర్ కల్లా పంచాయతీ భవనాల నిర్మాణాలు పూర్తి కావాలని ఆదేశం

## ఉపాధి కూలీల నమోదులో నల్గొండ జిల్లా ముందంజ

## కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధ్యానత ఇస్తున్నదని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ అన్నారు. బుధవారం ఆయన చిట్యాల మండలం, చిన్నకాపర్తి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, జల శక్తి అభియాన్జ నసంచాయ్--జన్ భాగీదారి కార్యక్రమాలను పరిశీలించారు. అంతేకాక ఉపాధి కూలీలతో మాట్లాడి పనులు ఎలా జరుగుతున్నాయని? వేతనాలు సమయానికి అందుతున్నాయా? అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారా? అనిఅడిగి తెలుసుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి పనులు చేస్తున్నామని, రోజుకు సుమారు రూ.300 వరకు కూలి అందుతోందని మహిళ కూలీలు తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక



ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16.20 లక్షల మంది ఉపాధి హామీ కూలీలు పనిచేస్తుండగా, నల్గొండ జిల్లాలో 1.20 లక్షల మంది పనిచేస్తున్నారని అన్నారు. ఉపాధి కూలీల నమోదులో రాష్ట్రంలో ముందంజలో ఉన్న నల్గొండ జిల్లాను జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. మహిళా సంఘాలకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.870 కోట్లు, మహిళల కోసం ఆర్టీసీ బస్సుల నిర్వహణకు రూ.1300 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అన్ని గ్రామపంచాయతీ భవనాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నకాపర్తి చెరువును పరిశీలించి,ఉపాధి పనుల్లో తీస్తున్న మట్టిని రైతుల పొలాల్లో వేయడం వల్ల భూమి సారవంతం అవుతుందని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ నిధులను వినియోగించాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంకుడు గుంతల నిర్మాణంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని , చిన్నకాపర్తి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, ప్రస్తుతం ఉన్న 800 కుటుంబాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్యను 500కు పెంచాలని చెప్పారు. గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి ద్రాక్ష, కాకర, చింత, అశ్వగంధ, కరివేపాకు, నేరేడు, బాదం, రాగి, మామిడి వంటి మొక్కలను పరిశీలించారు. గ్రామంలో రహదారులు, హెల్త్ సెంటర్, మహిళా సంఘాల భవనాల నిర్మాణ పనులను కూడా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ చిన్నకాపర్తి గ్రామంలో ఉపాధి పథకాల అమలుపై ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఉపాధి కూలీలకు తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, టెంట్లు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో జిల్లాకు జాతీయ అవార్డు రావడం గర్వకారణమన్నారు. జలసంచాయ్ జన భాగీ దారి పథకంపై మే 11 నుంచి జూన్ 10 వరకు ఆరు నియోజకవర్గాల్లో నాలుగు బృందాలతో ప్రచార రథాలు తిరుగుతూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు. స్పెషల్ కమిషనర్ లక్ష్మి, జాయింట్ కమిషనర్ నరసింహులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, ఏపీ డి నరసింహారావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి, గ్రామ సర్పంచ్ సుందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వెంట ఉన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పశువుల్ని రోడ్ల మీదకి వదిలితే ప్రాణాలు గాల్లోకి

## ---డా. పెంటయ్య, అసిస్టెంట్ డైరెక్టర్

అక్షరకలం కోదాడ

కోదాడ పట్టణం లక్ష్మీపురం కాలనీ వాసి షేక్ నబీ తన పెంపుడు గేదెలను , ఎండ కాలమే కదా బైట పైరు కూడా లేదు లే అలా బైట తిరిగి మేసి అవే ఇంటికి వస్తాయి లే అని బైటకు వదిలారు. అవి రాత్రికి ఇంటికి రాలేదు, ఎక్కడో మేతకు పోయి ఉంటాయిలే పొద్దున్నే వస్తాయని అనుకుంటే ఉదయమే ఖమ్మం రోడ్డుమీద లారీ తగిలి లక్ష విలువైన పాడి గేదె చనిపోయింది. రెండు సంవత్సరాల పడ్డ కి కొమ్ము విరిగి కాలు విరిగి కనిపించింది. హుటాహుటిన కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకు రాగా అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య శస్త్ర చికిత్సతో కొమ్ము తొలగించి విరిగిన కాలు కి సిమెంట్ కట్టు వేసి అతికించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ పశుపోషకులు తమ పశువులను బైటకు వదిలివేయకుండా ఉదయం రెండు గంటలు సాయంత్రం రెండు గంటలు ఎండలేని సమయం లో బైట తిప్పి ఆ పై ఇంట్లోనే చల్లటి ప్రాంతంలో గడ్డి వేసి మేపుకోవాలని సూచించారు.అలా కాకుండా బైటకు వదిలితే రోడ్ల పై యాక్సిడెంట్లతో మరణించడమేకాక వాహన దారులకు గాయాలు, మరణాలకు కూడా కారణమవుతాయని అన్నారు. అంతేకాకుండా నీరు నిండిన బావుల్లో పడిపోవడం, కుంటలు చెరువుల్లో బురదల్లో కూరుకుపోవడం, తెగిన కరెంట్ తీగలు తగలి చనిపోవడమే కాక లక్షల్లో విలువైన పశువులను దొంగలు ఎత్తుకు వెళ్లే అవకాశాలు ఉన్నందున పశువులను ఇంటివద్దనే మేపడం మేలు అన్నారు. చికిత్సలో సిబ్బంది రాజు, చంద్రకళ, సాగర్, రాజేష్ పాల్గొన్నారు.



# ఈదురు గాలుల బీభత్సం లేచిపోయిన హోటల్ పైకప్పు

అక్షరకలం కోదాడ



కోదాడ పట్టణ సమీపంలోని దుర్గాపురం క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులు తీవ్ర బీభత్సాన్ని సృష్టించాయి. గాలుల ధాటికి ఇక్కడ నిర్వహిస్తున్న ఒక హోటల్ పైకప్పు రేకులు పూర్తిగా లేచిపోయి భారీ నష్టం వాటిల్లింది. ప్రమాద సమయంలో హోటల్లో ఉన్నవారంతా అప్రమత్తమై సమయానికి బయటకు పరుగులు తీయడంతో పెద్ద ప్రాణాపాయం తప్పింది.ఈ ప్రమాదంలో హోటల్‌లోని ఫ్రిజ్‌లు, కూలర్లు, ఫ్యాన్లు, వంట సామాగ్రితో పాటు పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని హోటల్ యజమాని జమళ్ళపూడి వేణు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నష్టాన్ని అంచనా వేసి, తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కన్నీరుమున్నీరయ్యాడు.

# ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షరకలం కోదాడ



కోదాడలో ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తూ, ఇటీవల సీతారాంపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన ఫోటోగ్రాఫర్ ఇమ్రాన్ కుటుంబాన్ని కోదాడ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు మానవత్వంతో ఆదుకున్నారు. ఇమ్రాన్ మృతితో బాధలో ఉన్న ఆయన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే సంకల్పంతో యూనియన్ సభ్యులు విరాళాలు సేకరించారు. ?సభ్యులందరూ కలిసి ఎవరికి తోచిన విధంగా వారు ఆర్థిక సహాయం అందించగా మొత్తం రూ.60,500 జమ అయింది. ఈ నగదును బుధవారం యూనియన్ ప్రతినిధులు కోదాడలోని ఇమ్రాన్ నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు. తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచేందుకు విరాళాలు అందించిన ప్రతి ఒక్క ఫోటో, వీడియోగ్రాఫర్‌కు అసోసియేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వనపర్తి వర్మ,మరికంటి లక్ష్మణ్, పిల్లుట్ల వెంకట్, శ్రీరామ్ కలర్ ల్యాబ్ వాసు,స్వామి, శ్యామల సైదులు, ప్రభాకర్, అల్లా బక్షు,శంకర్, నరేష్,అహమ్మద్, ఆనంద్ పాల్గొన్నారు.

# నేడు భువనగిరి కి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాక

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో గురువారం జరిగే ధాన్యం కొనుగోళ్ల పై సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొంటారని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం భువనగిరి సమావేశం అనంతరం పెద్దపల్లి, హనుమకొండ జిల్లాలో మంత్రి పర్యటించి ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగాలని, రైతులు ధాన్యం అమ్మకాల్లో ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయనున్నారు.

# ముందుచూపు లేకే ధాన్యం కొనుగోళ్లలో జాప్యం

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

అక్షరకలం బిబినగర్

ప్రభుత్వాలకు ముందుచూపు లేకపోవడం వల్లే మార్కెట్లలో ధాన్యం నిల్వలు పెరిగిపోయాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి విమర్శించారు. బుధవారం బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కమిటీతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్‌కు ధాన్యం తెచ్చి నెల రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు జరగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటా వేసి మిల్లులకు, గోదాములకు పంపించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైస్ మిల్లుల నుండి బియ్యాన్ని సేకరించకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సమస్యను జటిలం చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. దిగుబడి పెరిగిందని నెపం రైతులపై నెట్టడం అవివేకమన్నారు.భవిష్యత్తులో సాగు విస్తీర్ణం, దిగుబడి మరింత పెరుగుతుందని.. అందుకు తగ్గట్టుగా ప్రతి గ్రామంలో



గోదాములను నిర్మించాలని డిమాండ్ చేశారు. లారీల కొరతను తీర్చకపోవడం ప్రభుత్వం చేతగానితనమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బండారు శ్రవణ్ కుమార్, నాయకులు గాడి శ్రీనివాస్, బండారు శ్రీరాములు, నిర్వాహకురాలు చింతల సంతోష మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం

## స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్

## నల్గొండ జిల్లాలో ఉపాధి హామీ, జలశక్తి పథకాలపై ఉన్నతాధికారుల సమీక్ష

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం




గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే గ్రామీణ స్థూల జాతీయోత్పత్తి



(రూరల్ జీడీపీ) పెరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లాలో పర్యటించి.. చినకాపర్తి, నార్కెట్‌పల్లి గ్రామాల్లో ఉపాధి హామీ, జలసంచాయ్ జన్ భాగీదారి పనులను తనిఖీ చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ పంప్ పనులను, మహిళా సూపర్ బజార్ స్థలాన్ని పరిశీలించారు.?అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే అత్యధికంగా 1.23 లక్షల పనిదినాలు కల్పించి మొదటి స్థానంలో నిలిచినందుకు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌ను, ఎంపీడీవోలను అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలు 8,029 ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. భవిష్యత్తులో వారికి రైస్ మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. మహిళలు ఆర్గానిక్ వ్యవసాయం, డైరీ, కూరగాయల సాగు వైపు మళ్లాలి.?బడ్జెట్ ఊ నిధులు: రాష్ట్ర బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి రూ.34,000 కోట్లు కేటాయించారు. పంచాయతీరాజ్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న రూ.300 కోట్లను త్వరలోనే విడుదల చేస్తారు. దేశంలోనే తొలిసారిగా అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు వేసేలా రాష్ట్రంలో 7,000 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. ఖాళీగా ఉన్న ఇంజనీర్ పోస్టులను భర్తీ చేస్తారని తెలిపారు. రూ.800 కోట్లతో 8,000 గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. నల్గొండ జిల్లాలోని 941 భవనాల నిర్మాణాలను నవంబర్ లోపు పూర్తి చేయాలి. గత రెండేళ్లలో మహిళా సంఘాలకు రూ.65,000 కోట్ల రుణాలు ఇచ్చారని వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ?జిల్లాలో ఉపాధి హామీ, మహిళా శక్తి పెట్రోల్ పంపులు, సోలార్ ప్రాజెక్టుల వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ కమిషనర్ లక్ష్మి, జాయింట్ కమిషనర్ నరసింహులు, డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎంపీడీవోలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

మందమర్రి, మే 27 అక్షర కలం:



మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయితీ లేమూరు శివారులో గల అక్రమ వెంచర్ల పై సమగ్ర విచారణ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బచ్చలి ప్రవీణ్ కుమార్ బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని లేమూరు శివారులో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, కొంతమంది వ్యక్తులు అక్రమ వెంచర్ల పేరుతో వ్యవసాయ భూములను ప్లాటింగ్ చేసి, విక్రయాలకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అనుమతులు, సంబంధిత శాఖల లేఅవుట్ ఆమోదాలు, గ్రామ పంచాయితీ నిబంధనలు పాటించకుండా వ్యవసాయ భూములను ప్లాట్లుగా విభజించి, విక్రయాలు నిర్వహించేందుకు ప్రయత్నించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడటమే కాకుండా అమాయక ప్రజలను మోసం చేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాటింగ్ నిర్వహిస్తూ, ప్రజలను ఆకర్షించే విధంగా ప్రచారం చేసి, లక్షల రూపాయల ఆస్తుల విక్రయాలకు సిద్ధమవుతున్నారని, దీనివల్ల భవిష్యత్తులో కొనుగోలుదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖలు వెంటనే స్పందించి, వెంకటాపూర్ గ్రామ పంచాయితీ లేమూరు శివారులో జరుగుతున్న అక్రమ వెంచర్లపై సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు సైతం సరైన ప్రభుత్వ అనుమతులు, లేఅవుట్ ఆమోదాలు, రిజిస్ట్రేషన్ సంబంధిత పత్రాలు పరిశీలించిన తర్వాత మాత్రమే ప్లాట్లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రజలను మోసపూరిత వ్యాపారాల నుంచి రక్షించేందుకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## కలెక్టర్ చంద్రశేఖర్ హెచ్చరిక

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడాలని ఆదేశం

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం



వానాకాల పంటల సాగులో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హెచ్చరించారు.బుధవారం ఉదయాదిత్య భవన్‌లో వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాల యజమానులు, వ్యవసాయ అధికారులు, ఏఈవోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకొంటాం నకిలీ విత్తనాల పట్ల , రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నకిలీ విత్తనాలపై సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలని కోరారు. రైతులు వరి సాగుపై మాత్రమే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా అవగాహన కల్పించాలని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గించి నానో యూరియాను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు దాని వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు.ఏఎంఆర్పీ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో బావుల కింద సాగు చేసుకునే విధానాలపై రైతులకు సూచనలు ఇవ్వాలని, ఏ ఒక్క రైతు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. హార్టికల్చర్ పంటలలో మునగాకు సాగును ప్రోత్సహించాలని, రైతులకు వానాకాల పంటలపై పూర్తి వివరాలు తెలియజేయాలని చెప్పారు. రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి ప్రతిరోజూ 6 వేల నమోదులు పూర్తి చేసేలా లక్ష్యంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యానఅధికారి సుభాషిని, తెలంగాణ సీడ్స్ రీజనల్ మేనేజర్ కృష్ణవేణి, వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.



# హరీష్ రావు, బల్క సుమన్‌లను సంఘ విద్రోహ శక్తులుగా పరిగణించాలి

### ప్రభుత్వ కార్యాలయాలు, రైళ్లు దగ్ధం చేయమంటూ కార్యకర్తలను రెచ్చగొట్టడం ప్రజాస్వామ్యంపై దాడి

### సిద్ధిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సిద్ధిపేట ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, కాంగ్రెస్ నాయకులు

**అక్షర కలం సిద్ధిపేట, మే 27:**

బీఆర్ఎస్ నేతలు టి.హరీష్ రావు, బల్క సుమన్ రైతుల పేరుతో రాజకీయాలు చేస్తూ రాష్ట్రంలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని సిద్ధిపేట ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ మరియు కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు.రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా పోరాడాల్సింది పోయి.వారిని రెచ్చగొట్టి శాంతిభద్రతలను భంగం కలిగించడం దుర్మార్గ రాజకీయాలకు నిదర్శనమన్నారు.ప్రభుత్వ కార్యాలయాలు, రైళ్లు దగ్ధం చేయాలని కార్యకర్తలను ప్రోత్సహించేలా మాట్లాడటం బాధ్యత గల నాయకులకు తగదని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ప్రజాస్వామ్యంలో హింసకు, విధ్వంసకర రాజకీయాలకు స్థానం లేదని, ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల్లో ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికే



ఉపయోగపడతాయని అన్నారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పూర్తి రుణమాఫీ చేయకుండా, రైతు సమస్యలను పట్టించుకోకుండా కాలం గడిపిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు రైతుల పక్షపాతులమని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. రైతు ఆత్మహత్యలు పెరిగినప్పుడు స్పందించని వారు, ఇప్పుడు రైతులపై కపట ప్రేమ చూపించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు.బల్క సుమన్ మిలిటెంట్ యాక్టివిటీస్‌ను ప్రోత్సహించేలా మాట్లాడటం అత్యంత ప్రమాదకరమని, యువతను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూడటం బీఆర్ఎస్ నాయకుల దివాళాకోరుతనానికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాలని పరోక్షంగా ప్రేరేపిస్తున్న టి హరీష్ రావు, బల్క సుమన్ లను సంఘ విద్రోహ శక్తులుగా పరిగణించాలని పూజల గోపిక్రిష్ణ మరియు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిద్ధిపేట సిద్ధిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సిద్దిపేట నియోజక ఇంచార్జ్ గౌ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం, ప్రజా అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుంటే, బీఆర్ఎస్ నేతలు మాత్రం అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాజకీయ మనుగడ కోసంప్రయత్నిస్తున్నారని అన్నారు.తెలంగాణ ప్రజలు శాంతిని కోరుకుంటారని, హింసాత్మక రాజకీయాలను ఎప్పటికీ సమర్థించరని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాస అంజన్న,మార్క సతీష్,డీసీసీ మహిళ అధ్యక్షులు ముద్దంలక్ష్మి, వాహబ్ ,చోటఅజమత్, పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

### అల్లా దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

### బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

### యువ నేత వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం సిద్ధిపేట మే 27:**



బక్రీద్ (ఈద్–ఉల్–అధా) పర్వదినం సందర్భంగా యువ నేత వంగ రాజేశ్వర్ రెడ్డి ముస్లిం సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.భక్తి,త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు.త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే గొప్ప సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఎంతోభక్తి భావం,విశ్వాసం, కరుణ, ఐక్యతకు సాంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు.హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలన్నారు.అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని అభిలషించారు.ఈ సంవత్సరం హజ్ యాత్ర పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక శుభాకాంక్షలుతెలుపుతున్నానన్నారు.అల్లా దయతో ప్రజలందరూ ఆరోగ్యంగా,సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తున్నానన్నారు.

# మరికల్ బస్టాండ్‌లో వర్షం నిల్వ: ప్రయాణీకులకు కొత్త తలనొప్పి

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,27)**







మరికల్ (మండలం) --- మంగళవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా మరికల్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నీరు నిలిచిపోయింది. చిన్న వర్షమే అయినప్పటికీ బస్టాండ్ లోనే కొన్ని చోట్ల నీరు నిలిచి ప్రయాణికులు సౌకర్యంగా బస్సుకి ఎక్కలేకపోతున్నారని స్థానికులు చెప్పారు.వృద్ధులు, చిన్నపిల్లలు మరియు బైఠకులు ఎక్కువగా ఇబ్బందిపడుతున్నారు.
అందులోపైనా బస్టాండ్ , కొందరు వద్ద పారికి నీటి దాటేందుకు కష్టం అవుతోంది. కొంతమంది ప్రయాణికులు బస్సులు రాకపోవడంతో నిరుత్సాహకరంగా వున్నారని కూడా వెల్లడించారు. ప్రజలు, బస్టాండ్ నిర్వహణలో గట్టి ప్రశ్నలు వేస్తున్నారు. వారు చెప్తున్నారు --- డ్రెయినేజ్ సరిచేయాలి, నేలను సమతల చేయాలి, మరియు వర్షాకాలానికి ముందే దీని పర్యవేక్షణ చేయాలంటున్నారు. జిల్లా పరిషత్ లేదా రవాణా విభాగం నుంచి త్వరగా సమస్యను పరిష్కరించాలని వారు కోరుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నీటి నిలువ ఉండకుండా తదు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం

## నేలరాలిన మామిడి కాయలు

**అక్షర కలం సిద్ధిపేట మే 27**



మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోళ్లలో ఆలస్యం, తూకం వేసిన బస్తాల తరలింపులో నిర్లక్ష్యం వల్ల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కుప్పలు పేరుకు పోయాయి.బస్తాలను రోజుల తరబడి కేంద్రాలలో వదిలేయడంతో చాలా చోట్ల బస్తాలు చెదలు పడుతోంది. దీనికి తోడు మంగళవారం కురిసిన వర్షానికి కేంద్రాల్లోని ధాన్యం తడిసి పోయింది.రాజగోపాలపేట బండపై ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. దీంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సిద్ధన్నపేటలోని నంగునూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో వడ్లు, మొక్కజొన్నల రాశులతో సందు లేకుండా ఉంది. రాత్రి కురిసిన వర్షానికి నీళ్ళు రాశుల మధ్య నిలిచి తొలగించడానికి వీలు లేకుండా మారింది. దీంతో వడ్ల కుప్పలు, మొక్కజొన్నల కుప్పల కిందికి నీరు చేరింది. నంగునూరులో తోకల బండపై ధ్యానం వానకు కొట్టుకు పోయింది. గట్లమల్యాల, తిమ్మాయిపల్లి, అంక్షాపూర్ తదితర గ్రామాలలో గ్రామాలలో ధాన్యం పూర్తిగా తడిచి పోయిందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తాలలో నింపి ధాన్యం పూర్తిగా తడిచిపోయింది.నర్మెట గ్రామంలోని రాజిరెడ్డి మామిడి తోటలో మామిడి కాయలు పూర్తిగా రాలి పోయాయి. ఆదే విధంగా మరికొంతమంది రైతులకు చెందిన మామిడి కాయలు రాలిపోయాయి.వర్షంతో కూడిన ఈదురు గాలులకు అంక్షాపూర్ గ్రామానికి చెందిన నమిలే రాజిరెడ్డికి చెందిన ఇంటి రేకులు పూర్తిగా లేచిపోయాయి.తిమ్మాయపల్లిలో మోత్కు కరుణాకర్ అనే రైతుకు చెందిన పశువుల పాక కూలిపోయింది.తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, వర్షానికి కొట్టుకు పోయిన ధాన్యానికి నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచి పోయి పలు గ్రామాలు చీకటిలో మగ్గాయి. రాంపూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో వ్యవసాయ క్షేత్రాల వద్ద నాలుగు చోట్ల 12 కేవీ విద్యుత్ వైర్లు తెగి పోయాయి.కురుస్తున్న వర్షాన్ని లెక్క చేయకుండా విద్యుత్ లైన్ మెన్ దుబ్బుడు సంపత్ రెడ్డి, అసిస్టెంట్ లైన్ మెన్ పడిగే శ్రీనివాస్, విద్యుత్ హెల్పర్ ఆరుట్ల శ్రీనివాస రెడ్డి లు రాత్రి చిమ్మ చీకట్లో వ్యవసాయ క్షేత్రాలు తిరిగి తెగిన తీగలను గుర్తించారు.రాత్రి మూడు గంటల సమయంలో తీగలను అతికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో పాలమకుల పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, రైతులు రాజిరెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాలో అకాల వర్షానికి తడిసిన వరిధాన్యంను కొంటాం రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు .. జిల్లా కలెక్టర్ కె హైమావతి

**అక్షర కలం సిద్దిపేట మే 27**



సిద్దిపేట జిల్లాలోని అన్ని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిచిన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుంది. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు సిద్ధిపేట జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు.రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరంలో రభీ సిజన్ లో 3.81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు.ఈ సీజన్లో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేయడానికి జిల్లాలో 427 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఇప్పటివరకు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని పేర్కొన్నారు ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు అకాల వర్షం కు తడిసిన ధాన్యాన్ని కొంద్రా కేంద్రాలలో ఉన్న ధాన్యం వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొంటామని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు కలెక్టర్ వెంట అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్లో పిడుగుపాటుతో రెండు ఎద్దులు మృతి ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 27)**



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్ర సమీపంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షంలో పిడుగు పడిన ఘటనలో రెండు ఎద్దులు చనిపోయాయి. తీలేరు గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటన్న సొంత ఎద్దు పిడుగు లాక్కుని మృతి చెందగా, ఆ ఎద్దు సుమారు రూ.80 వేల విలువైనదిగా ఆయన తెలిపారు.అప్పంపల్లి గ్రామానికి చెందిన గోటూరు శేఖర్ రెడ్డి కు చెందిన మరో ఎద్దు కూడా పిడుగునుండి మృతిచెందింది. ఎద్దుల మరణంతో సంబంధించిన రైతుల కుటుంబాల్లో తీవ్ర దుఃఖం నెలకొంది.పరిస్థితిని తెలుసుకునేందుకు స్థానిక అధికారులు ప్రాంతాన్ని సందర్శించి. రైతులు పిడుగు కారణంగా కలిగిన ఆర్థిక నష్టానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నారు.

# శిబిరంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు అవగాహన సదస్సు;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,27)**



సఖి వన్ స్టాప్ సెంటర్‌లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రజా పాలన --- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల భాగంగా మహిళా వారోత్సవాల్లో బుధవారం నిర్వహించిన అవగాహన శిబిరంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు సంబంధించిన చట్టంపై వివరణాత్మకంగా సూచనలు ఇచ్చారు. శిబిరాన్ని జిల్లా కేంద్రంలోని వివిధ శాఖల్లో పని చేయు మహిళా ఉద్యోగులు, శాఖాధిపతులు, స్థానిక సంస్థల ప్రతినిధులు కోసం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పని ప్రదేశాల్లో జరిగే లైంగిక వేధింపులపై వర్తించే చట్ట నిబంధనలు, అంతర్గత కమిటీలు, స్థానిక కమిటీలు ఏర్పాటు విధానం, ఆ కమిటీల బాధ్యతలు వివరించారు. ప్రభుత్వ మరియు సంస్థల్లో అవసరమైతే తప్పనిస?గా కమిటీలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం, కమిటీ సభ్యుల ఎంపిక, విచారణలో గోప్యతను ఎలా పరిరక్షించాలో స్పష్టం చేశారు. లైంగిక వేధింపుల ఫిర్యాదులను స్వీకరించడం, పర్యవేక్షణ, విచారణ ప్రక్రియలు, బాధితులకు తక్షణంగా తీసుకోవాల్సిన రక్షణా చర్యలు గురించి సవివరంగా అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ూఎవ–దీశీఇ వంటి ఫిర్యాదు నమోదు పథకాల ద్వారా ఆన్లైన్ విధానాలు, ఫిర్యాదు ఎలా నమోదు చేయాలో ప్రదర్శన చూపించారు మరియు స్థానికంగా అందుబాటులో ఉన్న సహాయ వనరుల వివరాలు ఇచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ శ్వేత సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, డీడబ్ల్యూ ఓ రాజేందర్ గౌడ్, వైద్యాధికారులు, జిల్లా సంక్షేమ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఇతర విభాగాల అధికారులు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు. పరిచయం పొందిన వారు చట్టంపై అవగాహన పెరిగినదని, వివిధ కార్యాలయాల్లో సంభవించే సంఘటనలను వెంటనే నివేదిస్తామని చెప్పారు.

# సిపిఎం పార్టీ లో చేరిన సామాజిక కార్యకర్త సోఫీ మజార్ హుస్సేన్



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,27)**

నారాయణపేట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సోఫీ మజార్ హుస్సేన్ సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు భూపాల్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఇటీవల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్ల సమస్యలపై జరిగిన ధర్నా సందర్భంగా ఆయన ఆ పార్టీలో చేరడం జరిగింది. ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడుతున్న సిపిఎం పార్టీ పట్ల ఆకర్షితులయ్యానని , బడుగు , బలహీన వర్గాల కోసం, మైనార్టీల కోసం,దేశం కోసం సిపిఎం పార్టీ చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయ కమని సోఫీ మజార్ హుస్సేన్ తెలిపారు.భారత రాజ్యంగాన్ని, లౌకికత్వాన్ని కాపాడాలన్నారు .దేశ రాజకీయాలలో సీపీఎం పార్టీ ఘనమైన పాత్ర నిర్వహిస్తోందన్నారు.నారాయణపేట పట్టణ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని తెలిపారు.

# బక్రీద్ వేళ గోవుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### కోయిలకొండ ఎక్స్‌రోడ్ చెక్‌పోస్ట్ వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు




**మహబూబ్‌నగర్, మే 27 (అక్షరకలం):**

బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ అప్రమత్తమైంది. జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య కోయిలకొండ ఎక్స్‌రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను బుధవారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఆయన పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గోవుల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అక్రమ రవాణా నివారణకు పోలీస్ శాఖ, పశుసంవర్ధక శాఖ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద పోలీస్ సిబ్బందితో పాటు పశుసంవర్ధక శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు.

# ఎంపీ వద్దిరాజు ముస్లిం సమాజానికి బక్రీద్ శుభాకాంక్షలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



బక్రీద్ పండుగ (ఈద్–ఉల్–అధా) సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం జరుపుకునే ప్రధానమైన పండుగల్లో ఒకటైన బక్రీద్ త్యాగానికి,భక్తి విశ్వాసాలకు ప్రతీక అని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.మహ్మద్ ప్రవక్త, ఇస్లాం బోధించిన మానవత్వం,ప్రేమ, శాంతి, సమానత్వం,దయ,కరుణ,క్షమా గుణాలు ఆనాడు,ఈనాడు, ఏనాటికైనా కూడా ప్రపంచ మానవాళికి ఆచరణీయం,అనుసరణీయం అని ఎంపీ రవిచంద్ర అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్ని ధర్మాలను సమదృష్టితో చూస్తారని,గౌరవిస్తారన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955